ANDHRA JYOTHI

3 APR 2020

లాక్‌డౌన్ నేపథ్యంలో

## ప్రతిరేషన్ కార్డుకి రూ.2 వేలు: మంత్రి మల్లాడి

యానాం, ఏప్రిల్ 2: కేంద్రపాలిత ప్రాంతమైనా పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రతి రేషన్ కార్డుకి రూ.2వేలు బ్యాంక్‌లో జమ అయ్యాయని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. లాక్‌డౌన్ సందర్భంగా పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి ప్రకటించిన విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముడు లక్షల యాభై వేల కార్డులకు జమ చేస్తున్నామన్నారు. తొలి విడతలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఎరుపు రంగు రేషన్‌కార్డు దారులకు ఈ మొత్తం గురువారం జమ అయ్యాయి. ఎరుపురంగు కార్డుదారులకు శుక్రవారం నుంచి జమకానున్నాయని తెలిపారు. అయితే ప్రజలు బ్యాంక్‌ల చుట్టూ తిరిగాల్సిన అవసరం లేకుండా బ్యాంక్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి గ్రామాలకే వచ్చి ఇచ్చే విధంగా కోరినట్లు తెలిపారు. ఇప్పటికే ఆంధ్రాబ్యాంక్, ఇండియాన్ బ్యాంక్ అధికారులతో మాట్లాడానన్నారు. మిగిలిన బ్యాంక్‌లతో మాట్లాడి రెండు రోజులలో పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా యానాం ప్రజల స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా మూడు లిక్విడ్ యాంత్రాలు కొనుగోలు చేసి అనునిత్యం యానాం, గ్రామాల్లో పిచికారీ చేసే విధంగా ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు.

ENADU

3 APR 2020

## లబ్ధిదారుల ఖాతాలకు రూ.2 వేలు

**యానాం, న్యూస్‌టుడే:** యానాం ప్రాంతంలో ప్రజలను ఆదుకోడానికి పుదుచ్చేరి ప్రభుత్వం రేషన్ కార్డుకు రూ.2 వేల చొప్పున నగదు బ్యాంకు ఖాతాలకు జమ చేసిందని మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు.

SAKSHI

3 APR 2020

## అందరికీ 'మన భోజనం'



**గిరియంపేటలో 'మన భోజనం' పథకంలో ఆహారం పంపిణీ**

యానాం: తీర ప్రాంత గ్రామాల్లో పేదలకు యానాం ఓల్డేజ్ హోమ్ ఆధ్వర్యంలో 'మన భోజనం' పథకం అమలు చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.5కే అందించిన భోజనం మంత్రి కృష్ణారావు ఆదేశాలతో గురువారం నుంచి మొబైల్ వ్యాన్ ద్వారా తీసుకెళ్లి ఉచితంగా అందిస్తున్నారు.

## పుదుచ్చేరిలో మూడుకు చేరిన పాజిటివ్ కేసులు

యానాం: పుదుచ్చేరిలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య మూడుకు చేరింది. న్యూఢిల్లీలోని నిజాముద్దీన్‌లో మతపరమైన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వచ్చిన ఇద్దరికి పాజిటివ్ వచ్చిందని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఎస్.మోహన్‌కుమార్ తెలిపారు. మూడో వ్యక్తి రిపోర్టు రావాలన్నారు. కాగా యానాం నుంచి ఒకరు, కారైకల్ నుంచి ఇద్దరు మతపరమైన కార్యక్రమానికి హాజరయ్యారని వీరిని సైతం ఐసోలేషన్‌లో ఉంచామన్నారు. మార్చిలో సౌదీ అరేబియా నుంచి మాహే వచ్చిన 68ఏళ్ల వ్యక్తికి పాజిటివ్ కేసు నమోదైంది. అతను కోలుకుని నెగిటివ్ రావడంతో ఇటీవల డిశ్చార్జ్ చేశారు.

ANDHRA PRABHA

3 APR 2020

## బిపిఎల్ కార్డుకు రూ.2వేలు జమ

**యానాం, ప్రభన్యూస్ :** కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా దారిద్య రేఖకు దిగువన ఉన్న ఎరుపు రంగు రేషన్ కార్డు వినియోగదారులకు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల చొప్పున పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి నారాయణ స్వామి ప్రకటించిన విధంగా గురువారం నుంచి వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. ఈ మేరకు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రెండు వేల రూపాయల ఆర్థిక సాయం నగదు జమ అయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కరోనా వైరస్ నియంత్రణ చర్యలో బాగంగా కోనసాగుతున్న లాక్‌డౌన్ కారణంగా ప్రజలు ఉపాధి లేకపోవడంతో ఈ ఆర్థిక సాయమందించామన్నారు. అదేవిధంగా ఓల్డ్ ఏజ్ హెూమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రూ 5 రూపాయలకే అందిస్తున్న మన భోజనం కార్యక్రమాన్ని ఉచితం చేసినట్లుగా తెలిపారు. అదేవిధంగా సుమారు ఐదువేల మందికి ప్రతిరోజు ఉచిత భోజనం అందించే విధంగా పార్సెల్ ద్వారా అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

PRAJA SAKTHI

3 APR 2020

## సాయం త్వరితగతిన విడుదల చేయాలి

**ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి**

ప్రజాశక్తి - యానాం

దేశంలో కరోనా మహమ్మరిని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం వైద్య నిమిత్తం ప్రజలకు ప్రకటించిన సాయాన్ని రాష్ట్రలకు త్వరితగతిన ఇవ్వాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కోరారు. ప్రధాని నరేంద్రమోడీ వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతలకు చెందిన ముఖ్యమంత్రులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన విషయం విదితమే. ఈ సందర్భంగా పుదుచ్చేరి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి, ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి అశ్విన్ కుమార్, డిప్యూటీ ఆరోగ్యశాఖ కార్యదర్శి, పుదుచ్చేరి కలెక్టర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రధానితో మాట్లాడినట్లు మంత్రి మల్లాడి తెలిపారు. ఇప్పటి వరకు మూడు పాజిటివ్ కేసులు నమోదయ్యాని, పుదుచ్చేరి రాష్ట్రావ్యాప్తంగా లాక్ డౌన్ కట్టుదిట్టంగా చేస్తున్నామని వివరించారు. పుదుచ్చేది, కారైకాల్, మహే, యానాం ప్రాంతలలోని అధికారులు ఎప్పటికప్పుడు కరోనా అంశాలపై చర్చిస్తున్నారన్నారు. నిత్యవసర వస్తువులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో శుక్రువారం నుండి బియ్యం, పంచదార, ఆయిల్, పప్పులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## బిపిఎల్ రేషన్ కార్డుకు రూ.2 వేలు జమ

ప్రజాశక్తి - యానాం

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా దారిద్య రేఖకు దిగువన ఉన్న ఎరుపు రంగు రేషన్ కార్డు వినియోగదారులకు కార్డుకు రూ.2 వేల చొప్పున పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణ స్వామి ప్రకటించినట్లు గురువారం నుంచి వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. ఈ మేరకు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ రూ.2వేలు జమయ్యే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓల్డేజ్ హోం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రూ.5 అందిస్తున్న మన భోజనం కార్యక్రమాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.